నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES




నాగర్‌కర్నూల్‌లో సిద్ధమవుతున్న సభావేదిక



# రేపే దళపతి రాక

- నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గులాబీ బాస్ కేసీఆర్ పర్యటన
- మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో..
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- జన సునామీని తలపించేలా మీటింగ్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- 22న మహబూబ్‌నగర్‌కు ప్రగతి ప్రదాత

9

గులాబీ దళపతి రాకతో ఉమ్మడి జిల్లా పరవశించనున్నది. నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆదివారం ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. అధినాయకుడికి జేజేలు పలికేందుకు శ్రేణులు సన్నద్ధమవగా.. లక్షల సంఖ్యలో జనసమీకరణ, ఏర్పాట్లలో అభ్యర్థులు, నాయకులు నిమగ్నమయ్యారు. జననేతకు నీరాజనం పలికేందుకుగానూ జన సునామీని నాలుగు సెగ్మెంట్లకు తీసుకురానున్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్ అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. పోలింగ్‌కు ఇంకా 12 రోజుల సమయం మాత్రమే ఉండడంతో కనీవినీ ఎరుగని రీతిలో పర్యటనను సక్సెస్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా 22న పాలమూరుకు సీఎం కేసీఆర్ రానున్నారు. అన్ని పార్టీల ముఖ్య నాయకుల పర్యటనతో రాజకీయం వేడెక్కింది. ఈ తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకున్నది.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో సభ నిర్వహణకు కొనసాగుతున్న ఏర్పాట్లు



కొల్లాపూర్‌లో ప్రారంభమైన డయాలసిస్ సేవలు

## కొల్లాపూర్ ప్రగతి సూపర్

- ఐకాన్‌లా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు
- సోమశిల-సిద్ధేశ్వరం బ్రిడ్జికి రూ.975 కోట్లు
- రూ.887 కోట్లతో 167-కే హైవే పనులు
- వంద పడకల దవాఖానకు శ్రీకారం
- ఎమ్మెల్యే బీరం చొరవతో మారిన రూపురేఖలు

*ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన కొల్లాపూర్‌లో నేడు సూపర్ ప్రగతి జరిగింది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కృషితో 'నా భూతో.. నా భవిష్యత్' అన్న చందంగా పనులు చేపట్టారు. తాగు, సాగునీటి వరప్రదాయిని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఐకాన్‌లా మారింది. రూ.887 కోట్లతో కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ మీదుగా నంద్యాల వరకు హైవే-167కే పనులు చకచకా సాగుతున్నాయి. రూ.975 కోట్లు సోమశిల-సిద్ధేశ్వరం మధ్య తీగల వంతెనకు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తయితే పట్టణం జంక్షన్‌గా మారనున్నది. అలాగే వంద పడకల దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపనతోపాటు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. ఉద్యానవన, పాలిటెక్నిక్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పలు గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయి. అలాగే రహదారుల విస్తరణ, పట్టణ సుందరీకరణ, మినీట్యాంక్ బండ్ నిర్మాణాలతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోయాయి.*

*- కొల్లాపూర్, నవంబర్ 17*

## పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- కాంగ్రెస్, బీజేపీ మాట వింటే మోసపోతాం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

12



గ్రామస్తులతో కలిసి ఆడిపాడుతున్న ఎమ్మెల్యే బీరం

## కాంగ్రెస్‌ను నమ్మితే.. నట్టేట మునుగుతాం

- సీఎం కేసీఆర్‌ది సంక్షేమ పాలన
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

16లో..



12లో..

## సిద్ధాపూర్‌లో గువ్వలకు నీరాజనం

- ఘనంగా స్వాగతం
- కాంగ్రెస్‌వి గ్యారెంటీ లేని హామీలు
- అభివృద్ధే బీఆర్‌ఎస్ అభిమతం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అచ్చంపేట మండలంలో ఎన్నికల ప్రచారం



వివిధ పార్టీ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

12లో..

## బీఆర్‌ఎస్‌తోనే అందరికీ న్యాయం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు తిలకం దిద్దుతున్న మహిళ